క్లుప్తంగా

కరపత్రాల విడుదల


కరపత్రాలను విడుదల చేస్తున్న నాయకులు

నకిరేకల్ : రెవెన్యూ చట్టం భూ సంస్కరణల కేంద్రంగా జరపాలని కోరుతూ రైతు కూలీ పోరాట సమితి ఆధ్వర్యంలో డిసెంబర్ 9న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరగబోయే రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని రైతుకూలీ పోరాట సమితి రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు బొమ్మకంటి కోమరయ్య కోరారు. సదస్సుకు సంబంధించిన ప్రచార కరపత్రాలను నకిరేకల్‌లో మంగళవారం ఆయన విడుదల చేసి మాట్లాడారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పల్లెబోయిన జానీ, గొల్లముల సైదులు, బంటు రామలింగం, శివయ్య, వెంకటయ్య, నరేష్ పాల్గొన్నారు.

పశువులకు గర్భకోశ వ్యాధి చికిత్సలు

తిప్పర్తి : జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో తిప్పర్తి మండలంలోని సర్వారం గ్రామంలో పశువులకు ఉచితంగా గర్భకోశ వ్యాధి చికిత్స నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడీఏ డా.రాజశేఖర్ మాట్లాడుతూ మండలంలోని అన్ని గోపాలమిత్ర సెంటర్‌లలో పశువులకు చికిత్స నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రైతులు అప్రమత్తంగా ఉండి తమ పశువులు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా చికిత్స చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో డా.యశ్వంత్, సిబ్బంది కౌసర్, గోపాలమిత్ర సూపర్‌వైజర్ శ్రీనివాస్, శంకర్, జల్లేల రవి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడిగా లింగయ్య


నియామక పత్రం అందుకుంటున్న లింగయ్య

మునుగోడు: మండలంలోని కొంపల్లి గ్రామానికి చెందిన బోయపర్తి లింగయ్య కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమితులయ్యారు. ఈమేరకు జిల్లా అధ్యక్షుడు బోడ స్వామి మంగళవారం లింగయ్యకు నియామక పత్రం అందజేశారు.

బీఆర్‌ఎస్ నాయకుడు మృతి

శాలిగౌరారం: మండలంలోని మనిమద్దె గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ పార్టీ నాయకుడు మాదు నర్సింహ(38) మంగళవారం ఇంటి వద్ద గుండెపోటుకు గురై మరణించాడు. విషయం తెలుసుకున్న తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్ గ్రామంలో నర్సింహ మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అదేవిధంగా మాధారంకలాన్, భైరవునిబండ గ్రామాల్లో ఇటీవల మృతిచెందిన బీఆర్‌ఎస్ పార్టీ నాయకుల కుటుంబాలను కిశోర్ పరామర్శించారు. ఆయన వెంట బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు అయితగోని వెంకన్న, చాడ హతీష్‌రెడ్డి, గుండా శ్రీనివాసులు, శేఖర్‌బాబు, విజయ్‌కుమార్, జలేందర్, నర్సయ్య, యాదయ్య, నర్సిరెడ్డి ఉన్నారు.

మహిళా పోలీస్‌స్టేషన్ ఎస్‌ఐకి సన్మానం


ఎస్‌ఐని సన్మానిస్తున్న క్లబ్ సభ్యులు

నల్లగొండ టూటౌన్ : ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి సందర్భంగా ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ఐసీఐ నీలగిరి స్టార్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం నల్లగొండలోని మహిళా పోలీస్ స్టేషన్ ఎస్‌ఐ విజయాబాయిని శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో క్లబ్ ప్రెసిడెంట్ నారాయణ, కవిత, వైస్ ప్రెసిడెంట్ భీష్మాచారి, సుకుమారి, ఉష, శ్రీధర్, సాగర్ పాల్గొన్నారు.

బీమా చెక్కు అందజేత


చెక్కు అందజేస్తున్న బ్యాంకు సిబ్బంది

నల్లగొండ టూ టౌన్: పట్టణంలోని పానగల్‌కు చెందిన ఎయిర్‌టెల్ పేమెంట్స్ బ్యాంకు వినియోగదారుడు గుండెగోని సాయికుమార్ ఇటీవల మరణించాడు. బ్యాంకు నుంచి మంజూరైన ఐదు లక్షల రూపాయల బీమా చెక్కును బ్యాంక్ అధికారులు, కాంగ్రెస్ నాయకుడు మోహన్‌బాబు మంగళవారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా బ్యాంకు అధికారులు మాట్లాడుతూ తమ బ్యాంకులో ఖాతా ఉన్న వినియోగదారులు ప్రమాదవశాత్తు చనిపోతే రూ.ఐదు లక్షల బీమా అందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సౌత్ హెడ్ భరత్, విజయేందర్, జోనల్ మేనేజర్ రమేష్, కుమారస్వామి, శ్యామల, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

సర్వారంలో తాగునీటి కొరత

- సక్రమంగా సరఫరా కాని మిషన్ భగీరథ నీరు
- ఇబ్బందులు పడుతున్న గ్రామస్తులు
- ఫిర్యాదు చేసినా పట్టించుకోని అధికారులు


సర్వారం గ్రామంలో నిరుపయోగంగా ఉన్న నల్లా


నీటి కోసం తవ్విన గుంత

తిప్పర్తి : రాష్ట్రవ్యాప్తంగా ఇంటింటికీ స్వచ్ఛమైన తాగు నీటిని అందించాలనే లక్ష్యంతో గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం 2016–17 సంవత్సరంలో మిషన్ భగీరథ పథకాన్ని ప్రారంభించింది. తిప్పర్తి మండలంలోని దాదాపు అన్ని గ్రామాల్లో మిషన్ భగీరథ పైపులైన్‌లు, ఓవర్‌హెడ్ ట్యాంకులు నిర్మించింది. మండలంలోని సర్వారం గ్రామంలో మిషన్ భగీరథ పథకం ద్వారా ప్రజలకు తాగు నీరు అందించడానికి మూడు విడతలుగా పనులు చేపట్టారు. సర్వారం గ్రామంలో మూడు ఓవర్‌హెడ్ ట్యాంకులు నిర్మించారు. అయినప్పటికీ నేటికీ సర్వారం గ్రామంలో ప్రజలకు సరిపడా మిషన్ భగీరథ మంచి నీరు అందడంలేదు.

పథకం ప్రారంభం నుంచి అరకొరగా..

సర్వారం గ్రామంలో మొత్తం మూడు వేల జనాభా ఉన్నారు. ఇంటింటికీ మిషన్ భగీరథ పథకం ప్రారంభించినప్పటి నుంచి ఆగ్రామంలో ఇప్పటివరకు గ్రామస్తులందరికీ పూర్తిస్థాయిలో మంచినీటిని అందించలేదు. నీరు సక్రమంగా సరఫరా కాకపోవడంతో గ్రామస్తులకు కష్టాలు తప్పడం లేదు. కొన్ని వీధుల్లో కనీసం చుక్కనీరు కూడా రావడంలేదు. మరికొన్ని వీధుల్లో మంచినీటి సరఫరా అరకొరగా జరుగుతోంది. ఓవర్ హెడ్ ట్యాంకుల సమీపంలో ఉన్న వీధుల్లోకి మాత్రమే నీరు సక్రమంగా సరఫరా అవుతోంది. ట్యాంకు దూరంగా ఉన్న కాలనీలకు నీరు సరఫరా కావడం లేదు. దీంతో ప్రజలు తాగు నీటి కోసం వేరే వీధుల్లోకి వెళ్లి కొద్దికొప్పో వచ్చే నీటిని ఒకటి రెండు బిందెలు తెచ్చుకుంటున్నారు. కొందరు ప్యూరిఫైడ్ వాటర్ కొనుక్కుని తాగుతున్నారు. మిషన్ భగీరథ పథకం ప్రారంభించినప్పటి నుంచి సమస్య ఉన్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అన్ని వార్డుల్లో గేట్ వాల్వ్ ఏర్పాటు చేసి గ్రామంలోని అన్ని కుటుంబాలకు తాగునీరు సరఫరా అయ్యేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

చుక్కనీరు రావడం లేదు



నల్లాలు ఎత్తులో ఉన్నందున నీరు పైకి ఎక్కడంలేదు. నల్లాల కింద గుంతలు తవ్వినా చుక్క నీరు రావడం లేదు. తాగునీటికి ఇబ్బంది పడుతున్నాం. కొన్ని వార్డుల్లో భగీరథ నీరు వచ్చినా వారు పట్టుకోనివ్వడం లేదు. గ్రామంలో తాగునీటి కష్టాలను పరిష్కరించాలి. ఎండాకాలంలో నీటి సమస్య మరింత ఎక్కువ అవుతుంది. అధికారులు పట్టించుకోవాలి.

– దారమల్ల మీనమ్మ, సర్వారం

గ్రామం మొత్తం నీటిని సరఫరా చేయాలి



మా గ్రామంలోని బీసీ కాలనీలో మిషన్ భగీరథ నీరు ప్రారంభం నుంచి రావడం లేదు. అధికారులకు పలు మార్లు చెప్పినా పట్టించుకోవడంలేదు. గ్రామంలో కొన్ని వార్డులకు మాత్రమే నీళ్లు వస్తున్నాయి. పైపులైన్ పునరుద్ధరిస్తామని అధికారులు చెబుతున్నారు కానీ చేయడంలేదు. సమస్యను పరిష్కరించి గ్రామం మొత్తం నీరు సరఫరా చేయాలి.

– బసవోజు జ్యోతి, సర్వారం

త్వరలో సమస్య పరిష్కరిస్తాం

సర్వారం గ్రామంలో మిషన్ భగీరథ పైపులైన్ కంట్రోల్ వాల్వ్‌లు, చక్రాలను కొందరు తొలగించారు. దీంతో నీరు ఎత్తు ప్రాంతంలోకి ఎక్కడం లేదు. త్వరలో గేట్ వాల్వ్‌లను ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరిస్తాం.

– గంగాభవాని, ఏఈ, ఆర్‌డబ్ల్యూఎస్

మహిళలు స్వశక్తితో ముందుకు సాగాలి


బాలమ్మను సన్మానిస్తున్న సిబ్బంది

రామగిరి(నల్లగొండ): ప్రతికూల పరిస్థితులను సైతం సమర్థవంతంగా ఎదుర్కొని మహిళలు స్వశక్తితో ముందుకు సాగాలని టీఎస్‌ఈడబ్ల్యూ డివిజనల్ ఇంజనీర్ శైలజ, బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ టి.సుధారాణి, మత్స్యశాఖ అధికారి చరిత అన్నారు. 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా మంగళవారం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో నిర్వహించిన మహిళా కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వివిధ శాఖల మహిళా అధికారులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గ్రంథాలయ కార్యదర్శి బి.బాలమ్మ, ఉమ్మడి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గాదె వినోద్‌రెడ్డి, మహిళా శిశు సంక్షేమ అధికారి కృష్ణవేణి, పద్మకుమారి, సునిత, నిర్మలాదేవి, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య పరీక్షలు


విద్యార్థినికి మందులు అందజేస్తున్న డాక్టర్

చిట్యాల : మండలంలోని ఏపూరు, పేరేపల్లి గ్రామాల్లోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలల విద్యార్థులకు మంగళవారం దివీస్ లాబోరేటరీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ జయంత్ ఆధ్వర్యంలో విద్యార్థులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కె.సానియా, ఎ.అంజయ్య, జి.సులోచన, సంస్థ ప్రతినిధులు ఎస్.సాయికృష్ణ, వి.వంశీ పాల్గొన్నారు.

జిల్లా ప్రధాన కార్యదర్శిగా మల్లేష్

చిట్యాల : ఫీల్డ్ అసిస్టెంట్స్ అసోషియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా పెద్దకాపర్తి గ్రామానికి చెందిన చేకూరి మల్లేష్ ఎన్నికయ్యారు. నల్ల గొండలో జరిగిన యూనియన్ జిల్లా సర్వసభ్య సమావేశంలో మల్లేష్‌ను ఎన్నుకున్నట్లు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొలుగు రవి, నల్ల ఆంజనేయులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

తహసీల్దార్‌కు వినతి

చండూరు : బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఈబీసీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ధర్మ సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు నేరళ్ళ లింగయన్ మంగళవారం స్థానిక తహసీల్దారుకు వినతిపత్రం అందించారు. అర్హులైన వారందరికీ ఒక ఎకరం వ్యవసాయ భూమి, 200 గజాల స్థలంలో నాలుగు గదుల ఇల్లు నిర్మించి ఇవ్వాలని కోరారు. కో కన్వీనర్ శ్రీశైలం, సుమన్, శంకర్, రాజకుమార్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం


చెక్కు అందజేస్తున్న గుత్తా సుఖేందర్‌రెడ్డి

నల్లగొండ టూటౌన్ : ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం లాంటిదని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. అనారోగ్య సమస్యలతో పలు ప్రైవేట్ ఆస్పత్రుల్లో చికిత్స పొందిన 67 మందికి మంగళవారం నల్ల గొండలోని తన క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గుత్తా సుఖేందర్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా లక్షలాది మంది ప్రజలకు మేలు జరుగుతోందన్నారు.

హామీల అమలులో ప్రభుత్వాలు విఫలం


మాట్లాడుతున్న తుమ్మల వీరారెడ్డి

కట్టంగూర్ : ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు తుమ్మల వీరారెడ్డి అన్నారు. మంగళవారం కట్టంగూర్ మండలంలోని ఇస్మాయిల్‌పల్లి గ్రామంలో జరిగిన సీపీఎం 8వ మండల మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం పార్టీ జెండాను సీపీఎం నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల, గంజి మురళి, కుమ్మరి శంకర్, మండల కార్యదర్శి పెంజర్ల సైదులు, ఎన్న నర్సిరెడ్డి, మోహన్, రామస్వామి, సుజాత, సైదులు,సురేందర్, రమేష్, బక్కయ్య తదితరులున్నారు.

చెరువు మట్టి తరలింపు అడ్డగింత


చెరువులో మట్టిని తవ్వుతున్న జేసీబీ

నల్లగొండ క్రైం: నల్లగొండ మండలంలోని అప్పాజీపేట గ్రామంలో కాకి చెరువు నుంచి రోడ్డు నిర్మాణం కోసం చెరువు మట్టి తరలిస్తుండడంతో మంగళవారం గ్రామస్తులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ లోతుగా గుంతలు తీయడం వల్ల భూగర్భ జలాలు తగ్గుతాయని అధికారులు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని అన్నారు.

నకిరేకల్‌లో అఘోరి హల్‌చల్

నకిరేకల్ : పట్టణంలోని బైపాస్ రోడ్డులో అఘోరి హల్‌చల్ చేసింది. ఈమె విజయవాడ వైపు నుంచి సోమవారం రాత్రి 11 గంటల సమయంలో నకిరేకల్ శివారులో పద్మానగర్ హైవే జంక్షన్‌లో ఉన్న దేవి పెట్రోల్ బంక్ సమీపంలో తన వాహనాన్ని నిలిపి విశ్రాంతి తీసుకుంటోంది. సమాచారం పోలీసులకు తెలియడంతో సీఐ రాజశేఖర్, ఎస్‌ఐ లచ్చిరెడ్డి సిబ్బందితో అక్కడికి చేరుకుని ఆమెతో మాట్లాడారు. ఈ రాత్రికి చెరువుగట్టుకు వెళ్లి విశ్రాంతి తీసుకోవాలని చెప్పినా ఆమె వినిపించుకోలేదు. అక్కడే తన వాహనంలో మంగళవారం తెల్లవారుజామున 5 గంటల వరకు విశ్రాంతి తీసుకుని హైదరాబాద్ వైపు వెళ్లింది.

దళారుల చేతిలో రైతులు మోసపోవద్దు

చండూరు : రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను దళారులకు అమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు నల్పరాజు రామలింగయ్య అన్నారు. మంగళవారం చండూరులోని సీపీఐ కార్యాలయం మాదగోని నరసింహ భవనంలో నిర్వహించిన మండల కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. డిసెంబర్ 30న జిల్లా కేంద్రంలో జరిగే శతాబ్ది ఉత్సవాల బహిరంగ సభను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సీపీఐ మండల సహాయ కార్యదర్శి బొడ్డు వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మండల సహాయ కార్యదర్శి పల్లె యాదయ్య, మండల కార్యవర్గ సభ్యులు తిప్పర్తి రాములు, బరిగల వెంకటేష్, దోటి వెంకన్న, బండమీది వెంకన్న, సీహెచ్ ఉషయ్య, ఇరిగి సంజీవ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న నలపరాజు లింగయ్య

తైక్వాండోలో రజక పతకం


సాయిప్రియను అభినందిస్తున్న మాస్టర్లు

చిట్యాల: పట్టణానికి చెందిన సిరసనవాడ వెంకన్న రెండో కూతురు సాయిప్రియ ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన తైక్వాండో పోటీల్లో రజక పతకం సాధించినట్లు తైక్వాండో మాస్టర్ పట్టిట సుధాకర్ మంగళవారం తెలిపారు. గచ్చిబౌలిలో జరిగిన 38వ తెలంగాణ ఇంటర్ డిస్ట్రిక్ట్ సబ్ జూనియర్ తైక్వాండో పోటీల్లో సాయిప్రియ(12) అండర్– 20 కేజీల విభాగంలో రజత పతకాన్ని సాధించింది. సాయిప్రియను తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ ప్రెసిడెంట్ డి.సతీష్‌కుమార్, ప్రధాన కార్యదర్శి ప్రవీణ్‌కుమార్ అభినందించారు.

జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి


మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి

తిప్పర్తి : మిర్యాలగూడలో డిసెంబర్ 2,3,4 తేదీల్లో జరగనున్న 21వ సీపీఎం జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి కోరారు. మంగళవారం తిప్పర్తి మండల కేంద్రంలోని నర్రా రాఘవరెడ్డి భవనంలో జరిగిన సీపీఎం మండల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు నన్నూరి వెంకటరమణారెడ్డి, మన్నెం భిక్షం, భీమగాని గణేష్, వెంకన్న, ఆకటి లింగయ్య, జంజిరాల సైదులు, శశిధర్, మంత్రాల మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ రాజ్య స్థాపనే కాంగ్రెస్ లక్ష్యం

- నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

నకిరేకల్ : రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్య స్థాపనే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. నకిరేకల్‌లో మంగళవారం ఇందిరాగాంధీ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మెయిన్ సెంటర్‌లో ఉన్న ఇందిరాగాంధీ విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశానికి ఇందిరాగాంధీ ప్రధానమంత్రిగా ఎనలేని సేవలు చేశారన్నారు. కార్యక్రమంలో పూజర్ల శంభయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ చౌగోని రజితాశ్రీనివాస్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ నాగులంచ వెంకటేశ్వరరావు, నకిరేకల్ మాజీ సర్పంచ్ పన్నాల రంగమ్మ, నకిరేకంటి ఏసుపాదం, బచ్చుపల్లి గంగాధర్‌రావు, పన్నాల రాఘవరెడ్డి, కొండ వెంకన్న, గాదగోని కొండయ్య, కందాల భిక్షంరెడ్డి, పన్నాల శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పేదరిక నిర్మూలనకు సంస్కరణలు తెచ్చిన ఇందిరాగాంధీ

నల్లగొండ: పేదరిక నిర్మూలన కోసం దేశ ప్రధానిగా ఆనాడు ఇందిరాగాంధీ ఎన్నో సంస్కరణలు తెచ్చారని కాంగ్రెస్ పార్టీ నల్లగొండ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం నల్లగొండలోని మంత్రి కోమటిరెడ్డి క్యాంపు కార్యాలయంలో దేశ తొలి మహిళా ప్రధాని ఇందిరాగాంధీ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ బ్యాంకులను జాతీయం చేయడంతోపాటు పేద ప్రజల సంక్షేమం కోసం ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చిన ఘనత ఇందిరమ్మదే అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకురి రమేష్, తిప్పర్తి మాజీ జెడ్పీటీసీ పాశం రాంరెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు బోడ స్వామి తదితరులు పాల్గొన్నారు.

చండూరు : మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ జయంతిని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చండూరు మండలంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో చండూరు మండలం, మున్సిపాలిటీ అధ్యక్షులు కొరిమి ఓంకారం, అనంత చంద్రశేఖర్‌గౌడ్, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు కోడి శ్రీనివాసులు, మాజీ సర్పంచ్‌లు కోడి గిరిబాబు, నల్లగంటి మల్లేశ్, సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు సాగర్, ఆంజనేయులు, సాపిడి రాములు, గండు వెంకట్‌గౌడ్, కల్లెట్ల మారయ్య, భూతరాజు దశరథ తదితరులు పాల్గొన్నారు.


నకిరేకల్ : ఇందిరాగాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే వీరేశం తదితరులు


చండూరులో..


శాలిగౌరారం : కేక్ కట్‌చేస్తున్న నాయకులు

మునుగోడు: మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాజీ ఎంపీపీ పోలగోని సత్యం గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, జాల వెంకన్నయాదవ్, బూడిద లింగయ్యయాదవ్, పందుల భాస్కర్, సాగర్ల లింగస్వామి, మేడి యాదయ్య, నడిమపల్లి యాదగిరి, నిమ్మల స్వామి, పాలకూరి యాదయ్య గౌడ్, ఆరేళ్ల సైదులు, దండు లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ : మండలంలోని వట్టిపల్లి చౌరస్తా వద్ద కాంగ్రెస్ నాయకులు మంగళవారం ఇందిరాగాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాందాసు శ్రీనివాస్, మాజీ జెడ్పీటీసీ మేతరి యాదయ్య, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పాల్వాయి అనిల్‌రెడ్డి, మార్నేలి ఊర్ధయ్య, బిచ్యానాయక్, ఐతపాక జంగయ్య, భీమానాయక్, వెంకటంపేట బాలయ్య, శంకర్, మల్లేష్, రాజునాయక్, రాము తదితరులు పాల్గొన్నారు.

శాలిగౌరారం: మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరాగాంధీ చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కందాల సమరంరెడ్డి, చామల జయపాల్‌రెడ్డి, గంట్ల వేణుగోపాల్‌రెడ్డి, షేక్ ఇంతియాజ్, జోగు శ్రీనివాసులు, చింత ధనుంజయ్య, వల్లకొండ పరమేష్, బొడ్డు నగేశ్, మాదగోని రామలింగయ్య, వలిశెట్టి సైదులు, భద్రయ్య పాల్గొన్నారు.


నల్లగొండ: ఇందిరాగాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

మహాసభల వాల్‌పోస్టర్ ఆవిష్కరణ


చండూరు : పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

చండూరు(గట్టుప్పల్) : నార్కట్‌పల్లి మండల కేంద్రంలో నవంబర్ 24న జరగనున్న జిల్లా మహాసభలకు మండలం నుంచి ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని టీఎస్‌యూటీఎఫ్ గట్టుప్పల్ మండల శాఖ అధ్యక్షుడు దాచేపల్లి రామకృష్ణ పిలుపునిచ్చారు. మంగళవారం మండల శాఖ ఆధ్వర్యంలో జిల్లా 6వ మహాసభల వాల్ పోస్టర్‌ను జెడ్పీహెచ్‌ఎస్ నామాపురం ప్రధానోపాధ్యాయుడు వంగూరు సంజీవయ్యతో కలిసి ఆవిష్కరించి మాట్లాడారు. ప్రధాన కార్యదర్శి బూరుగు వెంకటేశ్వర్లు, కుటుంబ సంక్షేమ నిధి కన్వీనర్ బి.పురుషోత్తంరాజు, కోశాధికారి ఎం.లింగ య్య, వై ప్రదీప్‌కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మర్రిగూడలో..

మర్రిగూడ : నార్కట్‌పల్లిలో ఈ నెల 24న నిర్వహించే టీఎస్ యూటీఎఫ్ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సంఘం మండల అధ్యక్షుడు నాగవరం శ్రీనివాస్ కోరారు. మంగళవారం మర్రిగూడ మండల కేంద్రంలో జిల్లా మహాసభల వాల్‌పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఎస్.శివస్వరూపరాణి, పున్నా కృష్ణయ్య, రజీయొద్దిన్, వెంకటేశం, వెంకటయ్య, శ్రీనివాస్, లింగస్వామి, సబిత, విజయ, నాగమనీషా, అనురాధ, కోమలి, భవాని, సూర్యకుమారి తదితరులు పాల్గొన్నారు.

రిజర్వేషన్లు అడ్డుకునేందుకు ప్రయత్నం


నినాదాలు చేస్తున్న నాయకులు

కనగల్: ఎస్సీ రిజర్వేషన్ అమలును అడ్డుకునేందుకు మాలలు ప్రయత్నిస్తున్నారని మాదిగ గ్లోబల్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు కత్తుల జగన్ కుమార్, ఎంజీఎఫ్ జిల్లా అధ్యక్షుడు నాగుల నరసింహ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు కత్తుల తులసీదాస్, కందుల మోహన్‌లు అన్నారు. మంగళవారం కనగల్‌లో ఎమ్మార్పీఎస్ నాయకుల ప్రత్యేక సమావేశంలో వారు మాట్లాడారు. జిల్లా కేంద్రంలో ఈ నెల 23న జరిగే మాదిగల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి పి.అంజయ్య, సత్యనారాయణ, దాసరి వెంకన్న, లింగయ్య, కొండల్, పరమేష్, శ్రీను, విజయ్ పాల్గొన్నారు.

యోగాతో మానసిక ఉపశమనం


యోగా శిక్షణ ఇస్తున్న మధుసూదన్

నార్కట్‌పల్లి : యోగా చేయడం వల్ల మానసికంగా, శారీరకంగా ఉపశమనం కలుగుతుందని యోగా శిక్షకుడు రావుల మధుసూదన్ అన్నారు. నార్కట్‌పల్లి మండలంలోని అమ్మనబోలు గ్రామంలో మధుసూదన్ మంగళవారం యోగా శిక్షణ తరగతులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు ఉదయం సాయంత్రం యోగా శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు.

ఉచితంగా వైద్యం అందించాలి

వేములపల్లి(మాడ్గులపల్లి) : బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ ప్రజలకు ఉచితంగా విద్యా, వైద్యం, ఉపాధి, భూమి, ఇళ్లు ఇవ్వాలని ధర్మ సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు జిల్లా నగేష్ అన్నారు. మంగళవారం మాడుగులపల్లి మండల కేంద్రంలో తహసీల్దార పద్మకు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. రాష్ట్రంలోని పేద విద్యార్థులకు కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్యతోపాటు ఉచిత వైద్యం అందించాలన్నారు. ఇల్లు లేని పేదలకు ఇళ్ల నిర్మించి ఇవ్వాలని, ఉపాధి కల్పించాలని కోరారు. మట్టయ్య, క్రాంతి, బాలరాజు, శివకృష్ణ, శివన్ పాల్గొన్నారు.